# విశాలాంధ్ర గుంటూరు జిల్లా

## ఖాతాదారుల శ్రేయస్సే పరమావధి కావాలి

క్రేన్ గ్రూపు సంస్థల అధినేత జీవీఎస్ఎల్ కాంతారావు

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం** : వ్యాపారాలు విస్తరించి లాభాలు గడించాలంటే నిజాయితి, నాణ్యతతో కూడిన ఉత్తమ సేవలు అందించడం ఒక్కటే మార్గమని క్రేన్ గ్రూపు సంస్థల అధినేత గ్రంధి వెంకట సత్య లక్ష్మీ కాంతారావు పేర్కొన్నారు. స్థానిక కొత్తపేట చిన్న మహా లక్ష్మమ్మ దేవాలయం వద్ద ముప్పిరిశెట్టివారి వీధిలో రామ్ రాజ్ కాటన్ వారి నూతన ఉత్పత్తులు వివేగం జిల్లా డిస్ట్రిబ్యూటర్ మీనాక్షి ట్రేడర్స్‌ను స్థానిక కార్పొరేటర్ పోతురాజు సమతతో కలసి కాంతారావు ఘనంగా ఆదివారం ప్రారంభించారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, వైసీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త నూరి ఫాతిమా, వైభవ్ ఫ్యాషన్స్ అధినేత కేవీ నాగేశ్వరరావు తదితరులు విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డిస్ట్రిబ్యూటర్లు కోట నితీష్, అద్దెపల్లి రాము మాట్లాడుతూ దేశంలోనే నాణ్యమైన ఉత్పత్తులకు మారుపేరుగా ఉన్న రామ్‌రాజ్ కాటన్ దోతీస్, షర్ట్స్, బనియన్స్ జిల్లా డిస్ట్రిబ్యూటర్లుగా సేవలందిస్తున్నామన్నారు.

## శ్యామరాజుపురం గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

**విశాలాంధ్ర-దుర్గి :** శ్యామరాజుపురం గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ నారెబోయిన గురుమూర్తి ఆరు మాసాల క్రితం ఆయన శ్యామరాజుపురం గ్రామ సర్పంచిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన విషయం విధితమే. ఆయన విశాలాంధ్ర ప్రతినిధితో ఆదివారం గ్రామ అభివృద్ధి గురించి మాట్లాడారు. గ్రామంలో మౌలిక సదుపాయాలైన రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజీ, వీధిలైట్లు కల్పనకు కృషి చేస్తానన్నారు. గ్రామంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానన్నారు. ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి సహాయ సహకారాలు, సూచనలు, సలహాలకు అనుగుణంగా పని చేసి గ్రామాభివృద్ధికి తోడ్పడతానని చెప్పారు. తనపై నమ్మకం ఉంచి సర్పంచి పదవిని అప్పగించిన పిన్నెల్లి బ్రదర్స్‌కు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## బలహీన వర్గాల కలలను సాకారం చేస్తున్న సీఎం

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం** : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతి పేదవాడి మొహంలో చిరునవ్వు చూడాలన్న ఉద్దేశ్యంతో బడుగు, బలహీన వర్గాలు కన్న కలలను సాకారం చేస్తున్నారని గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త నూరి ఫాతిమా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మా నమ్మకం నువ్వే జగన్'అనే కార్యక్రమం ఆదివారం నియోజకవర్గంలోని 17వ వార్డు ఎల్ఆర్ కాలనీ, సుగాలి కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు గురించి వివరించి బ్రోచర్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఫర్హాన, వార్డు అధ్యక్షులు యాదల చిన్న, వైసీపీ నాయకులు మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బికారీ, గుదే నాగేశ్వరరావు, యాదల రామ్, మురళీ తదితరులు ఉన్నారు.

## చర్మ వ్యాధులను నిర్లక్ష్యం చేయొద్దు

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** చర్మ వ్యాధులు ప్రాణాంతకం కాక పోయిన జీవన విధానంపై.. పని తీరుపై ప్రభావం చూపుతాయని ప్రముఖ చర్మ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ ఆర్.అమర్ అన్నారు. ఎస్‌హెచ్‌ఓ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ సంయుక్తంగా స్థానిక బ్రాడీపేటలో ఉన్న ఎస్‌హెచ్‌ఓ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. డాక్టర్ అమర్ మాట్లాడుతూ మధుమేహ బాధితులలో రక్తంలో షుగర్ శాతం అధికంగా ఉండటం, ఆహార నియమాలు, మందుల వాడటం, పోషక పదార్థాలు, విటమిన్ల లోపాలు ఉండటం, శరీరంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండటం, తదితర కారణాల వల్ల బ్యాక్టీరియా, వైరల్, ఫంగల్ చర్మ వ్యాధులు ఎక్కువగా వస్తుంటాయన్నారు. ముఖ్యంగా శరీరంలో తేమ ఎక్కువగా ఉండే సంకల్లో, గజ్జల్లో ప్రత్యుత్పత్తి అవయవాల్లో, కాలి వేళ్ళ మధ్యలో చర్మ వ్యాధులు ఎక్కువగా కనపడతాయని అన్నారు. శిబిరానికి అధ్యక్షత వహించిన డాక్టర్ టి.సేవకుమార్ మాట్లాడుతూ ప్రతి నెల రెండవ ఆదివారం ఎస్‌హెచ్‌ఓ సమావేశ మందిరంలో ఒక స్పెషలిస్ట్ వైద్యునితో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉమా మహేశ్వరరావు, చావ శివాజీ తదితరులు ఉన్నారు.

## సగరుల వన సమారాధన మహోత్సవం

**విశాలాంధ్ర-మంగళగిరి :** మంగళగిరి భగీరథ ఫ్యామిలీ రెస్టారెంట్ స్పోర్ట్స్ జోన్‌లో గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సగరుల వన సమారాధన మహో త్సవం జరిగింది. జరిగిన సగరుల ఆత్మీ య సమ్మేళనంలో పలువురు సగర ప్రముఖులు మాట్లాడారు. సగరులు ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. నగరంలో సగరులకు స్థలం కేటాయించి సుమారు 70 లక్షల రూపాయలు నిధులు కేటాయించి సగర భగీరథ కమిటీ హాల్ నిర్మాణం చేయించి ఇచ్చిన ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి(ఆర్కే)కు వారు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పందేటి సాంబ శివరావు, జూట్రు ఏడుకొండలు, సంఘం నాయకులు నంగళం ప్రసాద్, కర్నాటి శివ సత్యనారాయణ, కటారి విష్ణుమూర్తి, గండికోట అచ్చయ్య, రాజారావు, కగ్గా శ్రీను, దుంపల సోములు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ప్రేమ విందు

**విశాలాంధ్ర-పొన్నూరు :** హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిడుబ్రోలు శాంతోమ్ కరుణాలయం అనాధ ఆశ్రమంలో ఆదివారం ప్రేమ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రేమ విందు కార్యక్రమంలో 250 మంది అనాధలకు అన్నదానం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ప్రేమ్‌నాద్ మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు చేస్తున్న సేవలు అమోఘం అన్నారు. హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ అనాధలకు పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమాల ద్వారా మానవత్వాన్ని చాటుకుంటున్నారన్నారు. హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు డి.రాజా మాట్లాడుతూ ప్రేమ విందు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, డాక్టర్ కీర్తి, చల్లా వెంకట్రామిరెడ్డి, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు పూర్ణ, భాస్కర్, సుధాకర్, సురేష్, సొంగ శరత్, సోనీ అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల పోరాటంలో సీపీఐ భాగస్వామి కావాలి

ముప్పాళ్లను కలిసిన చేనేత ఐక్య వేదిక సంఘం నాయకులు

**విశాలాంధ్ర-అమరావతి :** అందాలు సృష్టించే చేనేత కార్మికుల జీవితలను ఆదుకునేందుకు సాగే పోరాటంలో సీపీఐ భాగస్వామి కావాలని జిల్లా చేనేత ఐక్య వేదిక సంఘం అధ్యక్షులు చిల్లపల్లి సత్యం కోరారు. ఆదివారం చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం కార్యవర్గ సభ్యులు పానయ్యతో కూడిన చేనేత నాయకులు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావును కలిశారు. నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ చేనేత బందు చేనేత సహకార సంఘాలకు ఆధ్యుడు ప్రగడ కోటయ్య చేనేత రంగ అభివృద్ధికి చేనేత కార్మికులు సంక్షేమం కోసం చేనేత సహకార సంఘాలు ఏర్పాటులో ఆయన కృషి అసమాన్యం అని అన్నారు. చేనేత సహకార సంఘాలకు 2018 మార్చి నాటికి గడువు ముగిసినా నేటికీ ఎన్నికలు నిర్వహించకపోవడం ప్రగడ కోటయ్య సేవలు విస్మరించడమే అని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. అటు కేంద్రం చేనేతకు జీఎస్టీ విధించి ప్రజలలో చేనేత వస్త్రాలు కొనుగోలు శక్తి తగ్గించిందని ఇటు రాష్ట్ర ప్రభుత్వం కూడా గతంలో చేనేతకు ఉన్న రాయితీలు, ప్రోత్సాహకాలు లేకుండా నేతన్న నేస్తం ఒక్క పథకంతోనే సరి పెట్టడం దారుణమన్నారు. వారి వారి హక్కులపై సాగే ఉద్యమంలో తమ వంతు సహకారం అందిస్తా మన్నారు. పల్నాడు జిల్లా జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం అధ్యక్షుడు చిల్లపల్లి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత కార్మికులు 3 లక్షల మంది, చేనేత ఉప వృత్తుల వారు 2 లక్షల మంది ఉన్నారని, సొంత మగ్గం ఉన్నవారికే అని కాకుండా మాస్టర్ వీవర్ వద్ద పనిచేస్తున్న వారికి, చేనేత సహకార సంఘాలలో పనిచేసే వారికి, చేనేత ఉప వృత్తుల వారికి కూడా నేతన్న నేస్తం పథకం అందించాలని అన్నారు. చేనేత కార్మికులు సంక్షేమం కోసం చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరగడం కోసం సహకారం అదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ చేనేత నాయకులు చిల్లపల్లి పానయ్య, చేనేత సంఘం నాయకులు అనుముల వెంకట్రావు, సీపీఐ జిల్లా నాయకులు మునగోటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## తాడికొండ సీటు సుచరితకు అంటూ ప్రచారం

**విశాలాంధ్ర-తాడికొండ :** వైసీపీ అభ్యర్థిగా తాడికొండ సీటు మేకతోటి సుచరితకు వరించనున్నదని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈసారి తాడికొండ సేటు సుచరితను వరించనున్నదని కొందరు వైసీపీ నేతలు భావిస్తున్నారు. సుచరిత స్వగ్రామం నియోజకవర్గంలోని ఫిరంగిపురం గ్రామం. స్థానికరాలు కావడంతో ఈసారి వైసీపీ సీటు ఆమెను వరించనున్నదని ప్రచారం జరుగుతుంది. స్థానిక ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవిపై అవినీతి ఆరోపణలు రావటంతో కొంతకాలం మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ తాడికొండ ఇన్‌ఛార్జిగా ఉన్నారు. గత ఏడాది కాలంగా కత్తెర సురేష్ కుమార్ తాడికొండ ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్నారు. ఇప్పటికే ఇంటింటి కార్యక్రమం వై నీడ్ ఏపీ జగన్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఈసారి తప్పనిసరిగా కత్తెర సురేష్ కుమార్‌కు తాడికొండ సీటు వరించనున్నదని ప్రజలు భావిస్తున్న నేపథ్యంలో అనుకోని రీతిలో సుచరిత పేరు తెరమీదకు వచ్చినట్లు ప్రచారం జరుగుతుంది. ఇప్పటి వరకు సమన్వయకర్తగా ఉన్న సురేష్ కుమార్‌ను అధిష్టానం ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం వెళ్ళమన్నట్టు సమాచారం. ప్రతిసారి అభ్యర్థిని మార్చుతూ ఉండటంతో నాయకులు, కార్యకర్తలు అయోమయానికి, ఆందోళనకు గురవుతున్నారు.

## కోడెల కార్తీక వన సమారాధన

**విశాలాంధ్ర-సత్తెనపల్లి:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నవ్యాంధ్ర ప్రదేశ్ తొలి శాసనసభాపతి, స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆశయాల కొనసాగింపులో భాగంగా ఆయన కుమారుడు సత్తెనపల్లి తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ ఆధ్వర్యంలో కులమతాలకు అతీతంగా ఏర్పాటుచేసిన సామూహిక కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆదివారం సత్తెనపల్లి పట్టణంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ముందుగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన యువనేత డాక్టర్ కోడెల శివరామ్ అతిథులచే జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం గావించి అన్న నందమూరి తారక రామారావు, స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ప్రతిమలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధిక సంఖ్యలో ప్రజలు సమారాదనలో పాల్గొన్నారు.

## సత్రశాలలో కార్తీక వనభోజనాలు

**విశాలాంధ్ర-రెంటచింతల:** కార్తీక మాసం ఆఖరు ఆదివారం పల్నాట పురాతన పుణ్యక్షేత్రం సత్రశాలలో బ్రహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు జరిగాయి. ప్రత్యేక పూజలు, హెూమాలు, అభిషే కాలు చేపట్టారు. ఆలయ కమిటీ ఛైర్మన్ బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో వేలాది మందికి అన్నదానం చేశారు. పరాశక్తి, జెన్కో ఉద్యోగుల కుటుంబాలు, జెట్టిపాలెం, గోలి ఇతర గ్రామాల దీక్షాపరులు వేడుకలలో పాల్గొన్నారు. రెంటచింతల ఆలయంలో ప్రమిదలలో వెంకటేశ్వరస్వామి రూపాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. రెంటచింతల మండల ఆర్యవైశ్యులు మాచర్ల జరిగిన కార్తీక మనభోజనాలకు ప్రత్యేక వాహనాలలో తరలిపోయారు.

## టీడీపీకి పూర్వ వైభవం తీసుకురావాలి

మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి

**విశాలాంధ్ర-అచ్చంపేట:** అచ్చంపేట మండలం కోనూరు గ్రామంలో పెదకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఆదివారం గ్రామంలో పర్యటించి, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ అకాల వర్షానికి నష్టపోయిన రైతుల్ని పలకరిస్తూ, వారిని ఓదారుస్తూ, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, క్లస్టర్ ఇంచార్జి బత్తుల శ్రీనివాసరావు, యూనిట్ ఇన్చార్జి వాసిరెడ్డి రవి, బత్తుల వెంకట్రావు, తాళ్లూరి లక్ష్మీనారాయణ, వేగుంట రాణి, గొల్లమూడి అచ్యుత రామారావు, ఆవుల గురునాథం, గొల్లమూడి పూర్ణచంద్రరావు (చందు), వెనుగండ్ల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## డీవీసీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**విశాలాంధ్ర-పెదకాకాని:** పెద కాకాని శివాలయం రోడ్డులో గల న్యూ ఇండియన్ పబ్లిక్ స్కూల్ ఆవర ణలో ఉదయం 9 గంటల నుండి మధ్యా హ్నం 2 గంటల వరకు డివిసి హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఉచిత వైద్య శిబి రంను హాస్పిటల్ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర ప్రారంభించారు. 450 మందికి వైద్య సేవలు, మందులు ఉచితంగా అందాయి. శిబిరంలో జనరల్ మెడిసిన్ డా.శ్రీవాణి, జనరల్ సర్జరీ డా.ఆసిష్, ఆర్థోపెడిక్స్ డా.వినయ్, గైనకాలజి డా.శృతి పాల్గొన్నారు. హాస్పటల్ మేనేజింగ్ డైరక్టర్ జ్యోతిర్మయి మాట్లాడుతూ సేవే లక్ష్యంగా ప్రతీవారం పరిసర ప్రాంతాల్లో ఇలాంటి శిబిరాలను నిర్వహించాలని నిర్ణయించారని తదుపరి శిబిరాన్ని ఈ నెల 16వ తేదీన నంబూరు గ్రామంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. శిబిరాన్ని మెడికల్ డైరెక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ సందర్శించారు. హాస్పిటల్ సిబ్బందితో సి.ఒ.ఒ, డా.నవీన్ కరణం పాల్గొన్నారు.

## దిక్కుతోచని స్థితిలో రైతాంగం

**విశాలాంధ్ర-అమరావతి :** దేశ ప్రజలకు పట్టెడు అన్నం పెట్టే రైతు మిచౌంగ్ తుఫాను కారణంగా చేతికొచ్చిన పంట నీట మునిగి దిగుబడి లేక తెచ్చిన అప్పులు తీర్చలేక ప్రభుత్వాల నుంచి ఆదరణ లేకపోవటంతో దిక్కుతోచని స్థితిలో రైతాంగం తల్లడిల్లుతున్నారని యువ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గంటా గోపి అన్నారు. మండల కేంద్రమైన అమరావతిలో ఆదివారం మాట్లాడుతూ తుఫాను కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వాన్ని ప్రదర్శించటం శోచనీయమని అన్నారు. యుద్ధప్రాతిపదికన మిర్చి, శనగ, వరి, పత్తి పండించే రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలన్నారు.

## తుపాను వల్ల దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**విశాలాంధ్ర-తాడేపల్లి :** గడిచిన వారం పది రోజుల్లో రాష్ట్రమంతట లక్షలాది ఎకరాల పంటలు తుఫాను కారణంగా నీట మునిగాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గుండిమెడ, చిర్రావూరులో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రుద్రరాజు మాట్లాడుతూ తుఫాను కారణంగా పంటలు దెబ్బతిని రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం రెవిన్యూ యంత్రాంగం ఇంతవరకు స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వెంటనే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసేవారని అన్నారు. రాష్ట్రంలో 70, 80శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఉన్నారని, ప్రధానంగా కౌలు రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పంట నష్టపోయిన రైతుకి ఎకరానికి రూ.50వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆత్మస్థైర్యం కోల్పోయి రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, ఆత్మహత్య చేసేసుకున్న వారికి ఎక్స్ గ్రేషియా కింద రూ.25 లక్షలు చెల్లించాలని అన్నారు. సీఎం జగన్ తాడేపల్లి ప్యాలెస్ వదిలి రైతుల మధ్యకి రావాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, రాష్ట్ర పీసీసీ వైస్ ప్రెసిడెంట్ బొల్లుకృష్ణ, జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, విజయవాడ సిటీ ప్రెసిడెంట్ నరసింహారావు, గుంటూరు పార్లమెంట్ ఇంచార్జ్ మురళి, మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జి షేక్ సలీం, తాడేపల్లి మండల అధ్యక్షులు పఠాన్ సుభాని, మంగళగిరి మండల అధ్యక్షులు కృష్ణారావు చౌదరి, జిల్లా కాపు సాధికార సంఘం అధ్యక్షులు రేమిడి శెట్టి హనుమంతు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు కంతేటి జీవన్ సాగర్, మంగళగిరి పట్టణ మహిళా అధ్యక్షురాలు కూర్మాల రాధిక, సీనియర్ నాయకులు గోలి సాంబశివరావు, జిల్లా (ఎస్‌టిసి అధ్యక్షులు)షేక్ కరీం పాల్గొన్నారు.

## 12 నుంచి 21వరకు దశావతార కళ్యాణ మహోత్సవాలు

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** స్థానిక అమరావతిరోడ్డు అన్నపూర్ణ నగర్, గోరంట్లలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం నందు ఈ నెల 12వ తేదీ నుంచి 21వ తేదీ వరకు దశావతార కళ్యాణ మహోత్సవాలు జరుగుతాయని దేవస్థానం అధ్యక్షులు గజవెల్లి వెంకట అప్పారావు, ఉపాధ్యక్షులు యర్రంశెట్టి వేణుగోపాల్ అన్నారు. ఈ మేరకు ఆదివారం దేవస్థాన ప్రాంగణం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశం నందు ఆయన కళ్యాణ మహోత్సవాలకు సంబందించిన వివరాలు తెలియజేశారు. 12వ తేదీ మంగళవారం నుంచి 20వ తేదీ బుధవారం వరకు ప్రతి రోజు సాయంత్రం 6గంటలకు సుదర్శన హోమం, రాత్రి 7గంటలకు స్వామివారి కళ్యాణం, రాత్రి 8.30గంటలకు స్వామివారి భోజన ప్రసాదము తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. 21వ తేదీ గురువారం ఉదయం 8.30 గంటలకు సుదర్శన హోమం, ఉదయం 10గంటలకు పూర్ణాహుతి జరుగుతుందన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు బంగారు దక్షిణావృత శంకం ద్వారా తీర్థము ఇవ్వబడునని వారు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## సందడిగా ఆర్యవైశ్య కార్తీక వనసమారాధన

**విశాలాంధ్ర-శావల్యాపురం:** మండలంలోని శానంపూడి శివారు బొందిలపాలెం గ్రామంలో వేంచేసియున్న అడివి పేరంటాలమ్మ దేవస్థానం నందు ఆర్యవైశ్య కార్తీక వనసమారాధన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలోని ఆర్య వైశ్యలు కుటుంబం సమేతంగా తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు, చిన్నారులకు లాటరీ ఏర్పాటు చేశారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. వనసమారాధన ఆనందోత్సాహాలతో కొనసాగింది. ఆర్యవైశ్య ప్రముఖులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అందరు కలసి వనభోజనాలు చేశారు.

## 'బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ'

**విశాలాంధ్ర-తుళ్ళూరు :** రాజధాని ప్రాంతంలోని తుళ్లూరు గ్రామంలో ఆదివారం బాబు షూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ తాటికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గడపగడపకు తిరుగుతూ టీడీపీ అధికారంలోకి వస్తే చేసే పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు దనేకుల సుబ్బారావు, రాష్ట్ర కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కాటా అప్పారావు పాల్గొన్నారు.

## క్రీస్తు జయంతి మహోత్సవాలు ప్రారంభం

**విశాలాంధ్ర-ఫిరంగిపురం:** రాష్ట్ర స్థాయిలో పేరు ప్రతిష్టలు పొందిన బాలయేసు కథెడ్రల్ దేవాలయంలో దేవాలయ విచారణ గురువులు రెవ.డా. ఫా. పామిశెట్టి బాలస్వామి ఆధ్వర్యంలో ఆదివారం క్రీస్తు జయంతి మహోత్సవ వేడుకలు రెవ.ఫా.బి.సురేష్ ప్రారంభించారు. ఈ నెల 22, 23,24, 25 వతేది వరకు జరుగ నున్న క్రీస్తు జయంతి వేడుకలకు గుర్తుగా దేవాలయానికి స్టార్ ఏర్పాటు చేసి జెండా ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముందుగా లయోల పబ్లిక్ స్కూల్ నల్లపాడు ప్రిన్సిపాల్ బి.సురేష్ ఎస్‌జె. దివ్యపూజా బలి కార్యక్రమాన్ని గావించారు. అనంతరం భక్తులకు క్రీస్తు జయంతి గురించి దైవ సందేశాన్ని పాదర్ సురేష్ అందజేశారు.

## పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, హక్కుల కోసం పోరాడిన జీవీకే

సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

**విశాలాంధ్ర-గుంటూరు :** పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక పోరాటాలు నిర్వహించి హక్కులను సాధించిన మహోన్నత వ్యక్తి అమరజీవి కామ్రేడ్ జీవీ కృష్ణారావు అని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి అన్నారు. కార్మిక ఉద్యమనేత, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఏఐటీయూసీ అగ్రనేత, అమరజీవి కృష్ణారావు 92వ జయంతి స్థానిక ఏటుకూరు రోడ్డు నగర ముఠా కార్మిక సంఘం కార్యాలయం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. కోట మాల్యాద్రి మాట్లాడుతూ గుంటూరు జిల్లా భూ పోరాటాల ద్వారా పేద ప్రజలకు గూడు కల్పించడం కోసం జైలు జీవితం అనుభవించి నగరంలో అనేక కాలనీల నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించారని అన్నారు. జిల్లాలో రాజకీయాలకు అతీతంగా గౌరవించే వ్యక్తి జీవీ కృష్ణారావు అని సీపీఐ జిల్లా కార్యదర్శిగా, నగర కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఆయన పనిచేశారని గుర్తుచేశారు. అసంఘటిత రంగ కార్మికులను ఏకం చేసి వారి హక్కులను సాధించే వ్యక్తి జీవీ కృష్ణారావు అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని, అదే ఆయనకు ఇచ్చే నివాళి అని అన్నారు. ఏఐటీయూసీ నగర గౌరవాధ్యక్షులు జి.సురేష్ బాబు మాట్లాడుతూ ఏఐటీయూసీ జాతీయ నేతగా హమాలీ ముఠా ఫెడరేషన్ వ్యవస్థాపకులు అయిన జీవీ కృష్ణారావు రాష్ట్రంలో ముఠా సివిల్ సప్లయిస్, భవన నిర్మాణ, మున్సిపల్ కార్మికులకు సంక్షేమ చట్టాలను రూపొందించడంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు జి.సుధాకర్, రఘురామిరెడ్డి, ఎస్‌కే సుభాని, ఎస్‌కే రశీదు, ఎస్‌కే బాబు, రామినేని శివయ్య, అంజి, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు రావుల అంజిబాబు, నగర నాయకులు కోట్ల మరియదాసు, సురేష్, వినుకొండ దేవిడ్, కిరణ్, చైతన్య, జాన్‌బాబు పాల్గొన్నారు.

## నేడు తుపాను, కరువులపై రౌండ్ టేబుల్ సమావేశం

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్

**విశాలాంధ్ర-గుంటూరు :** రాష్ట్రంలో తుఫాను, కరువులతో అల్లాడుతున్న 'రైతులు, గ్రామీణ పేదలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై' ఈ నెల 11వ తేదిన ఉదయం 10 గంటలకు గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ, ప్రజా సంఘాల నాయకులు, రైతు సంఘం నాయకులు పాల్గొంటారని చెప్పారు.

## కొవిడ్ ఫైటర్ కుటుంబానికి ఆర్థిక సాయం

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** కరోనా మహమ్మారి ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్న సమయంలో కన్నవారే దగ్గరికి రాని విపత్కర పరిస్థితులలో కుల, మతాలకు అతీతంగా దహన సంస్కారాలు నిర్వహించిన కోవిడ్ ఫైటర్స్ టీం సభ్యులలో ఒకరైన షేక్ అజ్మతుల్లా మరణం దిగ్భ్రాంతికి కలగచేసిందని బండి సాహితీ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండి అశోక్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. గుజ్జనగుండ్ల వాకింగ్ ట్రాక్ అసోసియేషన్ సభ్యులు, బండి సాహిత్య రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సభ్యులు ఆదివారం కోవిడ్ ఫైటర్ అజ్మతుల్లా ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.76 వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో వాకింగ్ ట్రాక్ అసోసియేషన్ కార్యదర్శి గుర్రాల శివశంకర్, సభ్యులు ఐకేవి ప్రసాద్, మిలటరీ యూసఫ్, సత్తార్, జిలాని, మన్సూర్, ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

## తెనాలిలో కార్తీక వనసమారాధన మహోత్సవాలు

**విశాలాంధ్ర, తెనాలి :** తెనాలి పట్టణ పరిసర ప్రాంతాలలో ఆదివారం కార్తీకమాస వనసమారాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వివిధ సంస్థలు చినరావూరు, మార్కెట్‌యార్డు, సంగం జాగర్లమూడి, అంగలకుదురు, చిలుమూరు ప్రాంతాలలో వనసమారాధన నిర్వ హించుకున్నారు. తెనాలి తాలూకా జూనియర్ కళాశాలలో తెనాలి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో జరిగిన వనసమారాధన ఉత్సవాలలో తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ పాల్గొన్నారు. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం ఆవరణలో శ్రీసత్యనారాయణ స్వామి వారి సామూహిక వ్రత మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు. తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డులో కాపుసంఘం వారు కార్తీక మాస ఉత్సవాలు నిర్వహించుకున్నారు. వనసమారాధనలకు విశేషంగా ఆయా సంబంధీకులు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ దినోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర, తెనాలి :** జె.యం.జె కళాశాలలో ఎన్.సి.సి. దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ డా.షైనీ, లెఫ్ట్‌నెంట్ డా.ఉషా క్రాంతి, ఎన్.సి.సి.కేర్‌టేకర్ వై.శారాసూసన్‌లు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్.సి.సి. కెడెట్స్ వివిధమైన నృత్యప్రదర్శనలు ప్రదర్శించారు. కెడెట్స్‌కి ర్యాంకులను అందజేశారు. లెఫ్టినెంట్ మాట్లాడుతూ ఎన్.సి.సి.యొక్క విశిష్టతను తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

**విశాలాంధ్ర, తెనాలి :** కొండవీటి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీలక్ష్మి పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం, వైకుంఠపురంలో కార్తీక వనసమారాధన సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ పాల్గొని శాస్త్రీయ, కూచిపూడి నృత్య బృందాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. శివకుమార్ మాట్లాడుతూ కార్తీక సమారాధనల సందర్భంగా కొండవీటి సేవా సమితివారు నృత్య కార్యక్రమాలను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. తద్వారా కళలకు ప్రోత్సాహం ఇస్తున్న సమితి భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. నృత్య కళాకారులను ప్రతిఒక్కరిని అభినందిస్తూ వారికి ఆశీర్వదించారు.

## 11న అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్ష

**విశాలాంధ్ర, తెనాలి :** ఈ నెల 11వ తేదీ సోమవారం ఉదయం 10గంటల నుండి తెనాలి సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్యాగ్రహదీక్ష జరుగుతుందని గుంటూరు జిల్లా అధ్యక్షులు బషీర్ తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ అగ్రిగోల్డ్ బాధితులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2019 ఎన్నికల్లో తాను అధికారంలోకి వచ్చిన వెంటనే వారికి రావాల్సినవి నయాపైసాతో సహా చెల్లిస్తామని వాగ్దానం చేశారని బషీర్ గుర్తు చేశారు. వెంటనే చెల్లించేందుకు కార్యాచరణకు పూనుకోవాలని కోరారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ బాధితులు హెచ్చు సంఖ్యలో పాల్గొని సత్యాగ్రహ దీక్షను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళలను చిన్నచూపు చూస్తే ఉద్యమిస్తాం

**విశాలాంధ్ర-మాచర్ల:** చట్టం న్యాయ వ్యవస్థల పట్ల మహిళలు అవగాహన పెంచుకోవాలని పల్నాడు జిల్లా ఓబీసీ మహిళా మండలి అధ్యక్షులు గంజర్ల ఆదిలక్ష్మి అన్నారు. స్థానిక మహిళా మండలి కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదిలక్ష్మి హాజరై మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం తెచ్చిన ప్రత్యేక చట్టాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా మానవుడు స్వేచ్ఛగా జీవించలేక పోతున్నాడన్నారు. రాను రాను మహిళల పట్ల దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయన్నారు. మహిళలు విద్యకు నోచుకోనంత మాత్రాన హక్కు లను కాలరాసేలా పోలీసులు, పలు కార్యాలయాల అధికారులు ప్రవర్తించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రతి వ్యక్తికి స్వేచ్ఛగా జీవించే హక్కు ఉంటుందని దానిని అమలుపరిచేలా ప్రతి అధికారి కృషి చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో భవానీ, రమణ, నాగమ్మ, విజయ, మున్న, బాల కృష్ణ, జక్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# విశాలాంధ్ర పల్నాడు జిల్లా

## పేదలకు చేస్తున్న సేవలు వెలకట్టలేనివి

'ఉచిత మెగా వైద్య శిబిరం'లో నూరి ఫాతిమా



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : హోప్ విన్ హాస్పిటల్స్ వారు పేద ప్రజలకు చేస్తున్న వైద్య సేవలు వెలకట్టలేనివని గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయ కర్త నూరి ఫాతిమా అన్నారు. ఈ మేరకు ఆదివారం హోప్‌విన్ హాస్పిటల్స్, యువ నారిస్ హెల్త్‌కేర్ ఆర్గనైజేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక పొన్నూరురోడ్డు హుస్సేన్‌నగర్ నందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వచ్చిన సుమారు 400 మంది పేషంట్లకు వైద్య పరీక్షలు చేసి అనంతరం అవసరమున్న వారికి ఉచితంగా మందులు కూడా అందజేశారు. అనంతరం నూరి ఫాతిమా మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాల ద్వారా హోప్‌విన్ హాస్పిటల్స్ వారు చేస్తున్న సేవలు, వారు చేస్తున్న అవగాహన సదస్సులు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. రూ.10లకే ఓపీ ఫీజు, రక్త పరీక్షలలో 50శాతం రాయితీ, మందులలో 10శాతం రాయితి కల్పించడం హోప్‌విన్ హాస్పిటల్స్ వారి సేవా నిరతికి తార్కాణం అని కొనియాడారు. అట్టడుగున్న ఉన్న ప్రతి సామాన్య పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందిస్తున్న హోప్‌విన్ హాస్పిటల్స్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ శిబిరంలో సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ షమ సుల్తానా, సీనియర్ ల్యాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ నజీరుద్దీన్, డాక్టర్ సలామ్, డాక్టర్ రాహుల్ రెడ్డి, డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ రిజ్వాన్, స్థానిక కార్పొరేటర్, హాస్పిటల్స్ మేనేజర్ పి.నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## 14న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-శావల్యాపురం : స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల14 వతేదీ గురువారం ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని తెలియజేశారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, మండలంలోని వివిధ శాఖల అధికారులు విధిగా సమావేశానికి హాజరవ్వాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు పూర్తి సమాచారంతో సమావేశాలకు హాజరు కావాలని అదేశించారు. గ్రామాలలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని యంపిడివో సూచించారు.

## ఏపీటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా నరేంద్ర, జోగేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-పొన్నూరు : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పొన్నూరు పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సిహెచ్ నరేంద్ర, కె.వి జోగేశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఏపిటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నందు ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ ఏపీటీఎఫ్ సభ్యుల విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఏపీటీఎఫ్ కార్యవర్గ ఎన్నికలకు ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు కె.బసవ లింగారావు నేతృత్వంలో ఎన్నికల అధికారులుగా ఎం.వెంకటే శ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఖలీద్‌లు వ్యవహరించగా ఎన్నికల పరిశీలకునిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్‌బాషా వ్యవహరించారు. పొన్నూరు పట్టణ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు వారు తెలిపారు. పొన్నూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సీహెచ్ నరేంద్ర కె.వి జోగేశ్వరరావులతో పాటు గౌరవ అధ్యక్షులుగా ఎండి జియావుల్ హక్, ఉపాధ్యక్షులుగా కే.నాగశాంతి, జి. రాజేష్‌బాబు, కార్యదర్శులుగా ఎ.వీర వర్ధన్, షేక్ ఖాదర్ భాషా, వి.శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలర్లుగా డి.రాజా, ఎన్‌వి రత్నం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సిహెచ్ నరేంద్ర మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటం సిద్ధంగా ఉన్నామన్నారు. 117 జీవోను, సిపిఎస్, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్న ఉపాధ్యాయుల వ్యతిరేక విధానాలను ఆయన ఎండగడ తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర జిల్లా నాయకులు, పొన్నూరు పట్టణ మండల ఏపీపీఎఫ్ శాఖల బాధ్యులు సభ్యులు పాల్గొన్నారు.

## కార్డ్స్ సేవలు అభినందనీయం



విశాలాంధ్ర-మాచర్ల : పట్టణంలో కార్డ్స్ సేవా సంస్థ సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు అన్నారు. ఆదివారం పట్టణంలో జరిగిన బాలబాట ఆర్గనైజర్ల సమా వేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చిన్న యోసోబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 7000 బాలబాటలను ఏర్పాటు చేసి విద్యను అందించటం చేయడం గొప్ప విషయం అన్నారు. కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం జరుపుకుంటారని, దీని ముఖ్య ఉద్దేశం వివక్షత లేనటువంటి మానవ సమాజాన్ని నిర్మించడమే అన్నారు. పేద పిల్లలకు కార్డ్స్ సంస్థ అందిస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు ఎనలేనివి అన్నారు. అనంతరం 30 మంది బాలబాట డివోలకు మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పేరుపోగు జార్జి, కడియం అన్నారావు, యాకోబు, ఏసుదాసు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురోడ్డులో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణ

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ముగ్గురోడ్డులో భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని కేకే రవికుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ముదిగొండ ప్రకాష్, రోడ్డ ఎలీషా, ఎనిబరి నరేష్, బోయలపల్లి రాజు, దారా నాని, జమ్మలమడుగు సుధాకర్, రామచంద్రపు జడ్సన్, దర్శనపు శామ్యూల్, కటికల యోహాన్, బుదాల దావీదు, ముగ్గురోడ్ యూత్ పాల్గొన్నారు.

## తాడికొండలో ఐక్య క్రిస్మస్ ఆరాధన

విశాలాంధ్ర-తాడికొండ : మండల కేంద్రమైన తాడికొండ మార్కెట్ యార్డు ఆవరణలో ఆదివారం మహోన్నతుని మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ ఆరాధన జరిగింది. క్రీస్తు పుట్టుక క్రిస్మస్ ప్రాధాన్యత గురించి వివరించారు. నా ప్రాణం నీవే యేసయ్య అనే సీడీని ఆవిష్కరించారు. క్రిస్మస్ కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ అత్తోట రవన్న, బ్రదర్ దేవరాజు, తిమోతి రాజన్న, శామ్యూల్, అధిక సంఖ్యలో క్రైస్తవ భక్తులు హాజరయ్యారు.

## దివ్యాంగులకు కృత్రిమ చేతుల పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి వారు ఆదివారం మంగళగిరి రాయల్ కన్వెన్షన్‌లో ఉచిత పంపిణీ శిబిరంలో 457 మంది దివ్యాంగులకు ఎల్‌ఎన్4 కృత్రిమ చేతులను ఉచితంగా పంపిణీ చేశారు. ఎల్ ఎన్ 4 కృత్రిమ చేయితో సాధారణ చేయివలె దాదాపు అన్ని పనులను చేయవచ్చు. వంట చేయటం, టూ వీలర్ లేదా కార్ నడపడం, వ్యవసాయ పనులు, వెల్డింగ్ పనులు, భవన నిర్మాణ పనులు లాంటి అన్ని రకాల పనులు చేసుకోవడానికి ఎల్‌ఎన్4 కృత్రిమ చేయి చాలా అనువుగా ఉంటుంది. అమెరికా నుంచి దిగుమతి చేసుకోబడిన ఈ కృత్రిమ చేతులు చాలా తేలికగాను దృఢంగాను ఉండటమే కాకుండా బ్యాటరీ కూడా అవసరం లేకుండా దివ్యాంగులకు అత్యంత అనువైన ప్రత్యామ్నాయంగా ప్రపంచవ్యాప్తంగా వాడబడుతున్నాయి. సుమారు 2 కోట్లు విలువైన ఈ ప్రాజెక్టు లబ్ధిదారులు ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల నుంచి మాత్రమే కాకుండా తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా ఉన్నారు. కృత్రిమ చేతుల ఉచిత పంపిణీ ఆదివారం ఉదయం 8 గంటలకు రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా 3150 గవర్నర్ డాక్టర్ బుసిరెడ్డి శంకర్ రెడ్డి ప్రారంభించారు. బెంగుళూరు, జైపూరు, హైదరాబాద్ నుండి వచ్చినటువంటి టెక్నీషియన్లు మంగళగిరికి చెందిన 15 మంది ఫిజియోథెరపిస్టులు లబ్ధిదారులకు చేతులను అమర్చి వాటిని ఉపయోగించటంపై తర్ఫీదును కూడా ఇచ్చారు. అమెరికాకు చెందిన ఎల్ఎన్ మెడ్యూస్ ప్రోస్తేటిక్ హ్యాండ్ ఫౌండేషన్ గ్లోబల్ అంబాసిడర్ కెవి మోహన్ కుమార్, ప్రాజెక్ట్ చైర్మన్ అనిల్ చక్రవర్తి, ప్రెసిడెంట్ అందే రేవంత్, సెక్రటరీ గాజుల శ్రీనివాసరావు, అందే మురళీమోహన్, డాక్టర్ వంశీకృష్ణ, నిరంజన్ గుప్తా, రాజశేఖర్ ప్రగడ, కౌతరపు వేణుగోపాల్, సుందరయ్య, బట్టు వెంకటేశ్వరరావు, రావెల శ్రీనివాసరావు తదితర రొటేరియన్లు ఈ భారీ సర్వీస్ ప్రాజెక్టును నిర్వహించారు. వీజే కాలేజ్, నిర్మలఫార్మసి కాలేజ్, విమ్స్ ఫిజియోథెరఫీ కాలేజ్ తదితర విద్యాసంస్థల విద్యార్థులు స్వచ్ఛందంగా లబ్ధిదారులకు సేవలు అందించారు. పంపిణీ శిబిరం ప్రారంభం అనంతరం జరిగిన సమావేశానికి రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా 3150 గవర్నర్ డాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎథిక్స్ కమిటీ చైర్మన్ మురుగుడు హనుమంతరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ రవి ప్రకాష్ రెడ్డి, రోటరీ జిల్లా 3150 పూర్వ గవర్నర్లు జాస్తి రంగారావు, అన్నే రత్న ప్రభాకర్, తాళ్ల రాజశేఖర్‌రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ ఎలమంచిలి వేణుగోపాల్, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

## ఐక్యతే అభివృద్ధికి మూలం

డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్



విశాలాంధ్ర-సత్తెనపల్లి : ఐక్యత ద్వారా అభివృద్ధి సాధించవచ్చునని డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం విశ్వబ్రాహ్మణ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభకు సంఘ గౌరవ అధ్యక్షులు చింతాడ రమేష్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు రాష్ట్రంలో ఇరవై లక్షలకు పైగా ఉన్నారన్నారు. కుల వృత్తులు చేస్తున్న విశ్వకర్మ ఆర్థికంగా ఎదగలేకపోయారని, తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా చదివించాలని కోరారు. అందరూ ఐక్యంగా ఉండాలని, అప్పుడు మాత్రమే రాజకీయ పార్టీలు గుర్తొస్తాయన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా బలంగా ఉన్న వారికే ప్రస్తుత సమాజంలో గుర్తింపు ఉందని, స్థానిక సంస్థలలో పోటీకి విశ్వకర్మలు సిద్ధం కావాలన్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు కోటగిరి పోతులురయ్య దాసు, భాస్కరాచారి, ఇతర కార్యవర్గ సభ్యులచే శ్రీనివాసరావు ప్రమాణం చేయించారు. విశ్వబ్రాహ్మణ మహిళల సంఘ అధ్యక్షురాలిగా తిప్పర్తి మధులత, విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం నూతన కమిటీ ఆదివారం ఏర్పడింది. నూతన అధ్యక్షురాలిగా తిప్పర్తి మధులత, కార్యదర్శిగా మహంకాళి పార్వతి, కోశాధికరిగా వెలగలేటి శివఛాయ ఏకగ్రవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గంలో దాసు కల్పన, నేమలికొండ గోపిక, లకనవరపు ఉమా మహేశ్వరి, కూరపాటి మహాలక్ష్మి, నూతలకంటి మహాలక్ష్మి, ఉపాధ్యక్షులుగా మహంకాళి దుర్గ, కల్లూరి మహేశ్వరి, సిద్దు శివకుమారీ, సుంకర భాగ్యలక్ష్మి, వంగిపురపు విజయలక్ష్మి, కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. వీరితో పాటు మరో పదిమంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. నూతన మహిళా సంఘం చేత విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు పోటులూరయ్య ప్రమాణం చేయించారు.

## ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు సహకరించిన వారికి ధన్యవాదాలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ఏపీ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ బిల్డింగ్ నందు అద్దెకుంటున్న పయనీర్ ఆటోమొబైల్ షాపును మాజీ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి, ప్రజా సంఘాలకు చెందిన గద్దె చలమయ్య, జ్ఞాన్ రాజ్ పాల్, డి.కోటేశ్వరరావు, జూపల్లి పాల్, పాల్‌రాజ్, ప్రజా సంఘాల నాయకుల సమక్షంలో ఖాళీ చేయించారు. పెన్షనర్ల సమస్యను పరిష్కరించడానికి మొదటి నుండి మంత్రివర్యులు అంబటి రాంబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రముఖ న్యాయవాది పక్కాల సూరిబాబు పూర్తి మద్దతు తెలియజేశారు. గదులను ఖాళీ చేసే విషయంలో వారు అందించిన సహాయ, సహకారాలు మరువలేనివి, స్థానిక మంత్రివర్యులు అధికారులు ఉద్యోగ కార్మిక సంఘాల సమస్యపై మద్దతు తెలియజేసినందుకు పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు రామారావు, జె.ప్రతాపరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెట్టి సైదులు, దాసరి శృంగారము, జక్కుల లక్ష్మీనారాయణ, కేబీఆర్జే ప్రసాద్, జగన్నాధ నాయుడు, రంగారెడ్డి, రామకోటయ్య, ఖాదర్ వలీ, ఇబ్రహీం, చంద్రయ్య, పురుషోత్తం, నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల నాయకుడు కోడెల శివరామ్

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : నమ్ముకున్న కార్యకర్తల కోసం ఎందాకైనా ధైర్యంగా నేనున్నాను మీకు అండగా అనీ నిలబడే నాయకుడు డాక్టర్ కోడెల శివరాం అని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ముక్తకంఠంతో తమ అభిమానాన్ని చాటారు. ఈ సంఘటన సత్తెనపల్లి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక వన సమారాధన వేడుకల్లో చోటు చేసుకుంది. కులమతాలకు అతీతంగా తండ్రికి తగ్గ తనయుడిలా అందరినీ కలుపుకుంటూ అందరం ఒక కుటుంబంలో కలిసి ఉండాలన్న భావనతో సహృదయంతో యువ నేత డాక్టర్ కోడెల శివరాం ఏర్పాటు చేసిన కార్తీక వన సమారాధన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.

## రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో వన సమారాధన

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని వడ్డేశ్వరం మామిడి తోటలో ఆదివారం రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో వన సమారాధన మహోత్సవం ఆట పాట కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వన సమారాధన కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు, చిన్నారులు ఆటపాటలతో డ్యాన్సులతో ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి సభ్యులు ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. వన సమారాధన జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇలాంటి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటపాట డాన్సులు నిర్వహించడం ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు పరుచూరి కిరణ్ కుమార్, కార్యదర్శి ఉండేల చంద్ర ఓబులరెడ్డి, కోశాధికారి గోపు నాగ రాజేష్, రోటరీ సభ్యులు మున్నంగి వివేకానందరెడ్డి, కాట్రగడ్డ శివనారాయణ, శెట్టి రామకృష్ణ, పీడీజీలు రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.

## కార్తీకమాస వనభోజనాలు

విశాలంధ్ర - వినుకొద : వినుకొండ పట్టణంలో శ్రీ సంతాన వేణు గోపాలస్వామి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో కార్తీక మాసం వనభోజాలు 6000 మందితో వివిధ రకాల సాంస్కృ తిక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపార వేత్త పీట్టముడుసుల లింగరాజు గారు, కనపర్తి వెంకటరావు కమిటీ సభ్యుల అధ్వర్యంలో లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా తాళ్ళ వెంకటేష్ యాదవ్, యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్ర శ్రీనివాసరావు కార్తీక మాసంలో వన భోజనాలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆనందం,ఆరోగ్య సందేశాన్ని కార్తీక వనభోజనాలు మనకు చాటిచెబుతున్నాయి. ముక్తికే కాదు సమైక్యతకు, చక్కని ఆరోగ్యానికి దోహదపడుతాయి. పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతాయి.

## డయల్ యువర్ ఆర్టీసీ డీఎంకు పలు సమస్యలు

విశాలాంధ్ర- వినుకొండ : వినుకొండ ఆర్టీసీ డిపో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలన్న ఉద్దేశంతో ఆర్టీసీ డిపో మేనేజర్ కోటేశ్వరరావు నాయక్ ఆదివారం ఉదయం 11గంటల నుంచి 12 గంటల వరకు డైయిల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కొందరు పలు సమస్యలను డిఎం దృష్టికి తెచ్చారు. తలార్లపల్లి గ్రామానికి చెందిన గురవయ్య ఫోన్ చేసి దాట్లవారిపాలెం మీదుగా వినుకొండకు బస్సును ఏర్పాటు చేయాలని కోరగా ఆ మార్గంలో అద్దంకి డిపోకు చెందిన సర్వీసులు తిరుగుతున్నట్లు డియం సమాధానమిచ్చారు. అబ్బూరి రామాంజనేయులు ఫోన్ చేసి శావల్యాపురం వయా సంతమాగులూరు రోడ్డు నుంచి పిడుగురాళ్ల మీదగా హైదరాబాదుకు ఎక్స్‌ప్రెస్ సర్వీసును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయాన్ని అధికారులకు తెలియజేస్తానని డియం హామీ ఇచ్చారు. మాసం ఆంజనేయులు కూడా సంతమాగులూరు రోడ్డు నుంచి హైదరాబాదుకు ఆర్టీసీ సర్వీసును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వినుకొండ పుల్లలచెరువుకు మధ్యాహ్నం మూడు గంటల తరువాత బస్సు లేదని తెలియజేయగా 6 గంటల వరకు సర్వీస్ లో ఉన్నట్లు డిపో మేనేజర్ సమాధానం ఇచ్చారు. అలాగే డిపో పరిసరాలు దుర్వాసనతో అధ్వానంగా ఉన్నాయని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆర్. ప్రకాష్ కోరగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటానని డిఎం హామీ ఇచ్చారు.

## ఘనంగా బ్రాహ్మణ కార్తీక వన సమారాధన

విశాలాంధ్ర - వినుకొండ : కార్తీక మాసం సందర్భంగా వినుకొండ నియోజకవర్గ బ్రాహ్మణుల కార్తీక సమారాధన స్థానిక బోస్ బొమ్మ సెంటర్ సాయిబాబా ఆలయంలో ఘనంగా జరిగింది. నియోజకవర్గ ప్రజల, బ్రాహ్మణుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ.. ఉదయం వెండి శివలింగానికి పట్టణ పౌరోహితులు డాక్టర్ ఎడవల్లి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో వేదమాత బ్రాహ్మణ సేవా సంఘం బ్రాహ్మణ సభ్యులచే వేద మంత్ర మంత్రాలతో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అమ్మవారికి మహిళామణులచే లక్ష కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తదుపరి శ్రీమతి గాలి రేవతి శిష్య బృందంవారు చేసిన భక్తి పూర్వక నృత్య ప్రదర్శనలు అందర్నీ అలరించాయి. వినుకొండ పట్టణ, పరిసర గ్రామ బ్రాహ్మణ బంధువులందరూ పెద్ద సంఖ్యలో హాజరైన వెల్లటూరు రోడ్డులో నిర్మాణం అవుతున్న బ్రాహ్మణ భవన్ నిర్మాణాన్ని, స్థలాన్ని కేటాయించిన ఎమ్మెల్యే బ్రహ్మనాయుడుని అందరూ అభినందించారు. త్వరలో నిర్మాణం పూర్తి కావాలని ముక్తకంఠంగా అభిలషించారు. శ్రీమతి గాలి రేవతి బృందాన్ని సత్కరించి, వారు శిష్య బృందానికి నిర్వాహకులు మొమెంటోలు బహుకరించారు. తదుపరి కార్తిక సమారాధన ఘనంగా నిర్వహించారు. మంత్రిరాజు సత్యనారాయణ, గాలి శ్రీనివాసరావు, ఎడవల్లి శ్రీనివాస శర్మ, భువనగిరి సుబ్రహ్మణ్యం, భాగవతుల రవికుమార్, గాలి శ్రీకృష్ణయ్య, తెలికేపల్లి బాబు, గాలి రమణ రావు, పి వి సురేష్, మారేపల్లి మూర్తి, అప్పరాజు నాగేశ్వరరావు మొదలగు బ్రాహ్మణ పెద్దలు మహిళలు పిల్లలు కుటుంబాలతో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-దుగ్గిరాల : ఇటీవల గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మోకాలుకు శస్త్రచికిత్స చేయించుకుని కోలుకుంటున్న ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లును ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కొలుకోని మరింత ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి కృషి చేసి రాబోయే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించు కునేందుకు మరింత ఉత్సాహంగా పనిచేయాలని ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు సూచించారని సుభాని తెలిపారు.

## కాంగ్రెస్ నేతల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రం దుగ్గిరాల గ్రామానికి చెందిన తుల్లిమిల్లి బసవ పున్నయ్య రైతు కుటుంబాన్ని ఆదివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకుని బాధితుని కుటుంబానికి రూ.35 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ శాసనసభ్యులు షేక్ మస్తాన్ వలి, జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, విజయవాడ పట్టణ అధ్యక్షులు నరహరశెట్టి నరసింహరాజు, మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ సలీం, పట్టణ అధ్యక్షులు కంతేటి జీవన్ సాగర్, మండల అధ్యక్షులు కృష్ణయ్యచౌదరి, తాడేపల్లి మండల అధ్యక్షులు పఠాన్ సుభాని పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల కోసం పోరాడిన దత్తు

విశాలాంధ్ర-అమరావతి : మండల కేంద్రమైన అమరావతిలోని శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్లో ఆదివారం ముదునూరు అక్షయ కుమార్(దత్తు) సంస్మరణ సభ నిర్వహించారు. సంస్మరణ సభకు దత్తు కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలువురు ఉపాధ్యాయులు, శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండె జబ్బులకు ఉచిత వైద్యసేవలు హర్షణీయం

విశాలాంధ్ర-కొల్లూరు : గుండె సంబంధిత వ్యాదులకు అవసరమైన వైద్య పరీక్షలు ఖర్చుతో కూడుకున్న ప్రస్తుత తరుణంలో ఉచిత వైద్య శిభిరం ద్వారా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిం చడం హర్షనీయమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. ఆదివారం కొల్లూరు కాకతీయ కళ్యాణ మండపంలో విజయవాడ హెల్ప్ వైద్యశాల ఆధ్వర్యంలో, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ కనగాల మధుసూదన్‌ప్రసాద్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్యం సామాన్యులకు అందుబాటులో లేకుండా ఖరీదైన నేపథ్యంలో ఇటువంటి వైద్య శిభిరాలు ద్వారా సామాన్య ప్రజానికానికి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి మెరుగైన వైద్య సేవలు అందజేయడంతో ఎంతో మందికి మేలు చేకూరుతుందన్నారు. ఈసందర్భంగా ఆయన వైద్య శిభిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

**రైతులను ఆదోకోకుంటే పోరాటం తప్పదు**

తుపాను కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోని పక్షంలో టీడీపీ ఆధ్వర్యంలో రైతులకు మేలు జరిగే వరకు పోరాటం చేయడం తప్పదని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ప్రభుత్వాని హెచ్చరించారు. ఆదివారం కొలూ లురులోని టీడీపీ మండల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మిచాంగ్ తుపాను కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్షల ఎకరాలలో పంట నష్టం ఏర్పడి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తుపాను కారణంగా నష్ట పోవడానికి ప్రభుత్వ అసమర్థతే ప్రదాన కారణమన్నారు. తమ అధినేత చంద్రబాబునాయుడు రైతాంగానికి మద్దతుగా నిలిచి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, ప్రభుత్వ అసమర్థతను ఎత్తిచూపుతుంటే అర్ధరహిత విమర్శలు చేస్తున్న పాలక పక్షం నేతలు రైతులను ఆదుకోవడంపై దృష్టి సారిస్తే మంచిదన్నారు. ఇప్పటివరకు నష్టపోయిన పంట నష్ట నమోదు చేపట్టడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి నష్ట పరిహార అంచనాలు నమోదు చేయడంతోపాటు, రైతులకు అవసరమైన విత్తనాలు పంపిణీ చేయడం తమ బాధ్యతగా గుర్తించి రైతులను ఆదుకోవాలని సలహా ఇచ్చారు. ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ, మాజీ ఎంపీపీ కనగాల మధుసూదన్ ప్రసాద్, కొల్లూరు వైస్ సర్పంచి దూళిపూడి కృష్ణ, వేమూరు మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ శిగిలిశెట్టి రాఘవరావు, సంఘం డైరి డైరెక్టర్ లక్ష్మి జ్ఞానానందభగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ విద్యార్థి నేత వినోద్‌కు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-గుంటూరు : నాడు ప్రజా సమస్యల పోరాటాలు అయినా, నేడు అదే ప్రజలకు అందిస్తున్న సేవలలో అయినా ఎప్పుడూ ముందు ఉండే వ్యక్తి వైసీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు చిన్నబత్తిన వినోద్ అని తోగట వీర క్షత్రియ సంఘ సభ్యులు అభినందించారు. ఆదివారం సంపత్ నగర్‌లోని రామనామ క్షత్రంలో ఓ ఫంక్షన్ కార్యాలయంలో తొగట వీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో అభినందన సభలో వినోద్‌ని తోగట వీర క్షత్రియ సంఘం గుంటూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షులు మోడెం వీరాంజనేయులు, జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ అభినందనలు తెలిపారు. జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు వినోద్ మాట్లాడుతూ తొగట వీర క్షత్రియ సంఘం కీర్తి ప్రతిష్టలను మరింత పెంపొందేలా బాధ్యతాయుతంగా తనకు ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. కార్యక్రమంలో తొగట వీర క్షత్రియ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : ప్రతి వ్యక్తి ఎదుటి వారి హక్కులకు భంగం కలుగకుండా జీవించడం అలవాటు చేసుకోవాలని పారా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ తురకా మంగయ్య అన్నారు. ఆదివారం పారా సంస్థ ఆధ్వర్యంలో ప్రతిపాడు మండలం యనమదల గ్రామంలోని రాజీవ్ నగర్‌లో బాలబాలికలతో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం జరిగింది. ఈ సమావేశంలో మంగయ్య మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 1948 డిసెంబర్ 10న విశ్వమానవ హక్కుల ప్రకటన చేసిందని, దాని ప్రకారం కుల, మత, వర్ణ, లింగ, ప్రాంతం, వృత్తి, వయోభేదం కారణంగా ఒక వ్యక్తిని తక్కువగా చూడకూడదని... అలా కాకుండా ఒక వ్యక్తి మరొక వ్యక్తి సమగ్ర అభివృద్ధిని ఆటంకపరిస్తే మానవ హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని తెలిపారు. ప్రతిఒక్కరూ తమ హక్కులను తెలిసికొని, ఎదుటి వారిని గౌరవంగా చూడాలని, ఆడ మగ తేడా లేకుండా ప్రతిఒక్కరికీ జీవించే హక్కు ఉందన్నారు. చివరగా బాలబాలికలు 'అందరం కలిసి మెలసి ఉంటాం-ఎవరి హక్కులకి భంగం కలుగకుండా జీవిస్తాం-మా హక్కుల్ని సాధించుకుంటామ్' అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, విద్యార్థులు స్థానికులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-గుంటూరు : ప్రజల ఆర్యోగం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలుగు దేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ తెలిపారు. ఆదివారం సంగడిగుంట ఎల్ఆర్ కాలనీలో దేగల ప్రభాకర్ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. రోగులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుండె, షుగర్, బీపీ, గైనిక్, ఆర్థో, సంబంధించిన సమస్యలతో పాటు జనరల్ మెడికల్ సమస్యలతో బాధపడుతున్నవారికి వైద్య సేవలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగడిగుంటలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చినట్లు ప్రభాకర్ వివరించారు. ఉచితంగా ప్రతిఒక్కరికి బీపీ, షుగర్, ఈసీజీ, గుండె సంబంధిత పరీక్షలు, అన్ని రకాల వైద్య సేవలు, మందులు ఉచితంగా అందజేశామని చెప్పారు. ఈ మెగా వైద్య శిబిరంలో 360 మందికి వైద్య పరీక్షలు ఉచితంగా చేశామని వివరించారు. ప్రజలకు ప్రతి వారం ఉచిత క్యాంపు ఏర్పాటు చేసి ఆరోగ్య నగరంగా గుంటూరుని తయారుచేస్తానని తెలిపారు. రోగులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాడాల్సిన మందులపై తగు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు అచంసెట్టి అన్వేష్, డాక్టర్ జ్యోత్స్న ప్రియాంక, డాక్టర్ సురేష్, డాక్టర్ పవన్ కుమార్, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మహమ్మద్ నసీర్, హసన్ బాషా, తాడివాక సుబ్బారావు, కొత్తూరి వెంకట్, యర్రగోపు నాగేశ్వరరావు, క్రోసూరి సతీష్, నిశంకరరావు అమర్నాథ్ పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

వైసీపీ ఎంటీఎంసీ నగర అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రతి వైసీపీ కార్యకర్తకు అండగా నేనున్నాంటానని మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ వైసీపీ అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి అన్నారు. ఆదివారం మంగళగిరి బైపాస్ రోడ్డు జెస్ట్ బేకరీ వద్ద ఎంటీఎంసీ వైసీపీ కార్యాలయంను ప్రారంభించారు. అనంతరం కార్పొరేషన్ పరిధిలో వైసీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వేమారెడ్డి మాట్లాడుతూ నేటి నుంచి కార్పొరేషన్ పరిధిలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు కార్యాలయం అందుబాటులో ఉంటుందన్నారు. కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య ఉన్నా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని వేమారెడ్డి అన్నారు. మంగళగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరనేది అధిష్టానం నిర్ణయిస్తుందని, అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకుంటామని, ఇది ఎమ్మెల్యే ఆర్కే వ్యతిరేక సమావేశం కాదని అన్నారు. వైసీపీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి మాట్లాడుతూ టీడీపీ గ్రాఫిక్స్ పార్టీ అని, బీసీ ఊకదంపుడు పార్టీ అన్నారు. బీసీలకు పెద్ద పీట వేస్తుంది సీఎం జగన్ అన్నారు. 2024 ఎన్నికలలో నారా లోకేష్‌ను చిత్తుచిత్తుగా 20 వేల ఓట్ల మెజార్టీతో ఓడించాలని పిలుపునిచ్చారు. కోట్లు కుమ్మరించిన లోకేష్ మంగళగిరి నుంచి గెలిచే ప్రసక్తే లేదన్నారు. జగన్‌కు మంగళగిరి వైసీపీ సీటును గెలిపించుకుని కానుకగా ఇస్తామని అన్నారు. మంగళగిరి తహశీల్దార్‌పై అవినీతి ఆరోపణలు చేసిన నిడమర్రు నాయకులు ఉయ్యూరు వెంకటరెడ్డి సుమారు 40 మందికి పాస్ పుస్తకాల మంజూరు చేయకుండా రిజెక్ట్ చేశారని, ఉండవల్లి ఔట్‌సోర్సింగ్ వాటర్ సప్లయి ఆపరేటర్ అనాధికారిక అప్రకటిత సర్పంచ్ కొనసాగుతున్నారని ఉండవల్లి కార్యకర్తలు వేమారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పాటిబండ్ల కృష్ణమూర్తి, బొమ్ము శివరామిరెడ్డి, బళ్లా శ్రీనివాసరావు, కల్లం సంజీవరెడ్డి, కల్లం అరవిందరెడ్డి, మంగళగిరి అంజుమన్ అధ్యక్షులు షేక్ అక్రం, తాడేపల్లి మాజీ వైసీపీ అధ్యక్షులు పాటిబండ్ల కృష్ణమూర్తి, ఆత్మకూరు మాజీ సర్పంచ్ బొమ్ము శివారెడ్డి, రేవేంద్రపాడు మాజీ సర్పంచ్ కొప్పుల శ్రీనివాసరావు, దుగ్గిరాల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీధర్ బాబు, మాజీ కౌన్సిలర్లు దర్శి విజయశ్రీ, మేకా పావని పాల్గొన్నారు.

## పొన్నూరులో పోలీసు బలగాల మోహరింపు

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు పట్టణంలో అంబేద్కర్ విగ్రహంపైకి ఎక్కి ఓ వ్యక్తి అవమానించాడని జై భీమ్ కమిటీ సభ్యులు, అంబేద్కర్ సంఘాలు శనివారం ఆందోళన చేపట్టి ఆదివారం పట్టణ బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఆదివారం తెనాలి డీఎస్పీ జనార్ధన రావు పట్టణంలో ప్రత్యేక పోలీసు బలగాలతో మోహరించారు. పట్టణంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.

# గుండ్లకమ్మ ప్రాజెక్టులో విరిగిన గేటుకు మరమ్మతులు చేయించాలి

- ప్రభుత్వం నిర్లక్ష్యం వీడకుంటే ప్రజాగ్రహం తప్పదు
- సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ
- ప్రాజెక్టును పరిశీలించిన సీపీఐ బృందం

విశాలాంధ్ర - అద్దంకి : గుండ్లకమ్మ పరివాహక ప్రాంతాల సాగునీరు, త్రాగునీరు కొరకు నిర్మించిన కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ జలాశయం గేటు రెండు రోజుల క్రితం విరిగి కొట్టుకుపోయిందని తమకేమీ పట్టనట్లు ప్రభుత్వం చోద్యం చూస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు. ఆదివారం జిల్లా సీపీఐ బృందంతో కలిసి గుండ్లకమ్మ ప్రాజెక్టు విరిగిన రెండవ గేటును పరిశీలించారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ భవిష్యత్తులో గుండ్లకమ్మ ప్రాజెక్టు అనేది ఉండేది అని చరిత్రలో నిలిచిపోయే విధంగా రాష్ట్ర ప్రభుత్వ తీరు ఉండటాన్ని ప్రజలందరూ ఆందోళనకు గురవుతారన్నారు. 16 నెలల క్రితం మూడో నెంబర్ గేటు కొట్టుకుపోతే ఇంతవరకు మరమ్మత్తులు చేయకపోవడం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఇప్పుడు రెండవ గేటు కూడా కొట్టుకుపోతే కనీసం ఎటువంటి చలనం లేకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. సీపీఐ రైతు సంఘాలుగా అనేక దశలుగా ఉద్యమాలు నిర్వహించి సమస్య తీవ్రతను రాష్ట్ర ప్రభుత్వానికి అధికారులకు ఎన్నిసార్లు తెలియచేసిన దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగా కళ్ళుండి చూడలేని ప్రభుత్వం సాధారణ ప్రజలు రైతులు వ్యవసాయ కూలీలు మీద ఎంత ప్రేమ ఉందో రాష్ట్ర ప్రభుత్వం గమనించుకోకపోతే భవిష్యత్తులో తీవ్రంగా దెబ్బతింటారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వెంటనే గుండ్లకమ్మ ప్రాజెక్టు రెండవ మూడవ నెంబరు గేటుల మరమ్మ త్తులను చేయించి భవిష్యత్తులో జిల్లాలోని అద్దంకి పట్టణానికి ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణానికి మంచినీటి సౌకర్యం ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా నిర్వాసితులకు డబ్బులు చెల్లించి రైతులకు రైతులకు ఉపయోగపడే విధంగా ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని ప్రభుత్వానికి సూచన చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అద్దంకి నియోజకవర్గ నాయకులు కే ఎల్ డి ప్రసాద్, షేక్ కాలేషా గారి ఖాదర భాష, రేగుల రవి, శ్రీను, దేవా, కందుల వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## వరద ముంపు బాధితులకు ప్రభుత్వం కంటితుడుపు చర్య

- సీపీఐ సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మిచౌంగ్ తుఫాన్ కారణంగా గ్రామీణ, పట్టణ లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లు నీట మునిగాయని, నీట మునిగిన ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం కంటి తుడుపు చర్యగా 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, ఉల్లిగడ్డలు, బంగాళదుంపలు కంటి తుడుపు చర్యగా అరకొరగా సరుకులు ఇస్తున్నారని సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్ విమర్శించారు. పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ నిత్యవసర సరుకులు పంపిణీ చేయమని పిడిఎస్ డీలర్లకు అప్పచెప్తే ఆ సరుకులు కొందరికి మాత్రమే ఇస్తున్నారన్నారు. బాపట్ల పట్టణంలో ప్రముఖ పేరు మోసిన డీలర్ ఆంజనేయులు ఉచితంగా పంపిణీ చేయమన్న సరుకులు పక్కదారి పట్టిస్తున్నారని దీనిపై అధికారుల పర్యవేక్షణ లేనందున వారి ఆటలు సాగుతున్నాయన్నారు. ప్రభుత్వ అధికారుల సమగ్ర విచారణ జరిపి వెంటనే ఆ రేషన్ డీలర్ ను తొలగించాలని సిపిఐ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. సిపిఐ పార్టీ సూచనల మేరకు గ్రామీణ ఉపాధి హామీ పథకం 200 రోజులు పనికి రోజుకి రూ . 600 కూలి పట్టణంలో ఉన్న వారికి కూడా అమలు చేసి పట్టణ ప్రాంత పేద ప్రజలను కూడా ఆదుకోవాలని శ్రీధర్ డిమాండ్ చేశారు.

## పూనూరు టీడీపీ గ్రామ నూతన కమిటీ

విశాలాంధ్ర - యద్దనపూడి : పూనూరు గ్రామ టిడిపి అధ్యక్షులుగా బోయపాటి సాంబశివరావు, మండల తెలుగు రైతు ఉపాధ్యక్షులుగా ఈరపనేని వాసు, ప్రధాన కార్యదర్శులు మేకా జక్రయ్యలు నూతన కమిటీని తెదేపా బాపట్ల అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఏకగ్రీవంగా ఆమోదించినట్లు యద్దనపూడి మండల అధ్యక్షులు నల్లపునేని రంగయ్య చౌదరి తెలిపారు. ఉపాధ్యక్షులుగా గాండ్ల శివయ్య, బడుగు కోటయ్య, కార్యనిర్వాహక కార్యదర్శులుగా మండవ వెంకటేశ్వర్లు, యలగాల పోతురాజు, కాపూరి హనుమంతరావు, కార్యదర్శులుగా గోరంట్ల లక్ష్మీనారాయణ, గంధం ఏసోబు, మూడవత్ శ్రీను నాయక్, బేతపూడి సైమన్, గన్నమనేని లింగారావులు ఎన్నుకున్నారు. గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించాలన్నారు. పార్టీ పూర్వవైభవానికి నూతన కమిటీ కృషి చేయాలన్నారు. అందరి సమన్వయంతో పార్టీ అధికారం లక్ష్యంగా పని చేయాలన్నారు. పార్టీ కార్యకర్తలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ అండగా నిలవాలన్నారు.

- తెలుగు రైతు నియోజకవర్గ కమిటీ ఇదే...

తెలుగు రైతు నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా పూనూరుకు చెందిన బత్తుల రాము, కార్యనిర్వాక కార్యదర్శిగా ఈదల రవి కుమార్ నియమించారు. నూతన కమిటీని మండల నాయకులు కనపర్తి నాగేశ్వరరావు ఉదయ తారక రామారావు కొరటాల వంశీకృష్ణ కోయ సతీష్, సింగ్ చంద్రశేఖర్ ఈదల అనిల్ కుమార్‌లు శుభాకాంక్షలు తెలిపారు.

## బీచ్‌లో ఇరువురి ప్రాణాలు కాపాడిన పోలీసులు

విశాలాంధ్ర - బాపట్ల : తెనాలి పట్టణానికి చెందిన సుభాని, శివలు ఆదివారం సెలవు కావడంతో స్నేహి తులతో పాటు సూర్యలంక సముద్ర తీరానికి వచ్చి మునుగుతుండగా ఒక్క సారిగా వచ్చిన పెద్ద అలల తాకిడికి వారు ఇరువురు సముద్రంలోకి కొట్టుకుపోతుండడంతో సూర్యలంక ఔట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్లు వెంటనే సముద్రంలోకి వెళ్లి యువకుల ప్రాణాలు కాపాడి ఒడ్డుకు తీసుకొచ్చారు. సూర్యలంక మెరైన్ పోలీస్ స్టేషన్ సిఐ సుబ్బారావు, చందోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజశేఖర్ యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎస్పీ మాట్లాడుతూ యాత్రికుల రక్షణ కొరకు సూర్యలంక సముద్ర తీరంలో పటిష్ఠ చర్యలు తీసుకున్నామన్నారు. సముద్రం తీరం వెంబడి గజ ఈతగాళ్లను నియమించడం జరిగిందన్నారు. హెడ్ కానిస్టేబుల్ ఏమ్.పోతురాజు, మెరైన్ పోలీస్ సిబ్బంది నాగార్జున, సోమేశ్వరరావు, గజఈతగాళ్లు నాగేశ్వరరావు, సురేష్, అజయ్, సుబ్బారావు, కోటయ్య లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## దివ్యాంగులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

- ఎమ్మెల్యే కోన రఘుపతి

విశాలాంధ్ర - బాపట్ల : దివ్యాంగులకు వైసీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. పట్టణంలోని చీలురోడ్డు సెంటర్ దగ్గర టీటీడీ కళ్యాణ మండపంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వైసీపీ జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన రఘుపతి చేతులమీదుగా దివ్యాంగులకు వీల్ ఛైర్‌లు, సంకకర్రలు దుప్పట్లు పంపిణీ చేశారు. కోన రఘుపతి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ద్వారా వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఒకటో తారీకునే వికలాంగులకు పింఛన్లు ఇంటి వద్దనే అందజేస్తున్నా రన్నారు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ వికలాంగులకు జగనన్న ప్రభుత్వం ద్వారా ఎన్నో సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు. దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు బందెల కిరణ్ రాజ్ మాట్లాడుతూ డిసెంబర్ 15వ తారీకున తాడేపల్లి వైయస్సా ర్సీపీ కేంద్ర కార్యాలయంలో దివ్యాంగుల విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర సభ జరుగుతుందని దిగ్విజయం చేయాలని కోరారు. వైసీపీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర నాయకులు కె.శివారెడ్డి, బందారు దుర్గారావు, గుంటూరు జిల్లా దివ్యా ంగుల విభాగం అధ్యక్షులు నూర్ బాషా అల్లాబక్షు, బాపట్ల పట్టణ లైన్స్ క్లబ్ అధ్యక్షులు అలపర్తి శ్రీనివాసరావు, గుంజి ఏడుకొండలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - బాపట్ల : పొన్నూరు పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దుర్మార్గంగా ప్రవర్తించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఆలిండియా ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పర్రె కోటయ్య తెలిపారు. రేపల్లె నియోజకవర్గం పెద్దపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నగరం మండలం జనసేన అధ్యక్షులు కర్ర సంతోష్, పెద్దపల్లి దళిత నాయకులు, దళిత గిరిజన మహిళలు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ హామీలు అమలు చేయాలి

సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర-రేపల్లె : అగ్రిగోల్డ్ బాధితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 12న రేపల్లె మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించ తలపెట్టిన సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రేపల్లె ఏరియా కన్వీనర్ గొట్టుముక్కల బాలాజీ, జిల్లా కమిటీ సభ్యులు కెవి సుబ్బారావులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన అసోసియేషన్ సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు విన్నాను నేనున్నాను మట తప్పను మడమతిప్పను అధికారంలోకి వచ్చిన వారం రోజులలో రూ. 10 రూపాయలు లోపు వారందరికి సొమ్ము చెల్లించి మిగిలిన బాధితులకు ఆరు నెలలలో వడ్డీతో సహ చెల్లిస్తామని, కోర్టు సంగతి ప్రభుత్వం చూసుకుంటుందని హామీనిచ్చి మోసం చేశారని ఆరోపించారు.

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అండదండలతో అనేక శాంతి యుత పోరాటాలు చేసి రూ.906 కోట్ల బాధితులకు ఇప్పించడంతో పాటు మరణించిన 142 మందికి రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా సాధించడం జరిగిందని వారు చెప్పారు. మరణించిన కుటుంబాలకు 5 లక్షలు కాదు 10 లక్షలు ఇస్తామని చేసిన వాగ్దానాన్ని కూడ అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. సిపిఐ నాయకులు పి. నాగాంజనేయులు అగ్రిగోల్డ్ అసోసియేషన్ నాయకులు షేక్ మొహిద్దీన్, శ్రీనివాసగుప్తా, ఎస్. ఉమా మహేశ్వరరావు, ఎం. లక్ష్మి పద్మ, గొపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తుపాను రైతులకు పరామర్శ పేరుతో చంద్రబాబు రాజకీయ యాత్ర : ఆమంచి

విశాలాంధ్ర- పర్చూరు : తుఫాను రైతులకు పరామర్శ పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన పర్యటనపై పర్చూరు వైసీపీ ఇంచార్జి ఆమంచి కృష్ణమోహన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆయన రాజకీయ లబ్ది కోసమే యాత్ర చేశారని ఎద్దేవ చేశారు. ఆదివారం వైసీపీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకి వ్యవసాయంపై చిత్తశుద్ధి లేదన్నారు. ఇలాంటి విపత్తులు వస్తే తాను ఏం చేసేవాడో చెప్పకుండా అకారణంగా ప్రభుత్వంపై బురద జల్లడం మంచిది కాదన్నారు. ప్రస్తుతం ఉన్న డ్రైనేజి సామర్థ్యం 39 వేల క్యూసెక్కులు అయితే ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు 97 వేల క్యూసెక్కుల వర్షపు నీటి ప్రవాహం వచ్చిందని వివరించారు. ఇలాంటి సమయంలో ఎవరైనా ఏంచేయగలరని ప్రశ్నించారు. ఇది ప్రకృతి విపత్తు తప్ప మరేదీ కాదన్నారు. చంద్రబాబు హయాంలో క్రాప్ ఇన్సూరెన్స్ ఐదు సం.లకు రూ.కోటి ఇస్తే జగన్ ప్రభుత్వం నాలుగు ఏళ్లలోనే 30 కోట్లు ఇచ్చిందని వివరించారు. వరదలిస్తే గాల్లో తిరగకుండా ఇంకెక్కడ తిరుగుతారని చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై ఆమంచి స్పందించారు. వైసీపీ ప్రభుత్వం రైతులకు 80 శాతం సబ్సిడీకి విత్తనాలను సరఫరా చేయబోతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు షేక్ బాబుల్లా, ముప్పాళ్ల రాఘవయ్య, నూతలపాటి బలరాం, కోటా శ్రీనివాసరావు, జువ్వా శివారాంప్రసాద్, గోరంట్ల శివకుమారి, తులసి నాగమణి, బిరుదు నాగేంద్రం, నాగేశ్వర రెడ్డి, కంచెనపల్లి రమేష్, ఆకుల హేమంత్, జంగా అనీల్, గాదె సురేష్, భాగ్యరావు, పాలేరు వీరయ్య, కూరాకుల ఇస్సాకు, కట్టే ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం

విశాలాంధ్ర - వేమూరు : లోక రక్షణార్థం మానవ రూపంలో జన్మించిన ఏసుక్రీస్తు బోధనలు ఆచర ణీయమని, ఆయన చూపిన మార్గం అనుసరణీయమని గ్రేస్ ఫౌండేషన్ చైర్మన్ కైతే పల్లి షాలెం రాజు అన్నారు. శనివారం రాత్రి అమృ తలూరు మండలంలోని మూల్పూరు గ్రామంలో లూథరన్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. షాలేం రాజు మాట్లాడుతూ, శాంతి, సౌభాతృత్వాల మేలు కలయిక క్రైస్తవ మత ముఖ్య ఉద్దేశం అన్నారు. పేదలను ఆదరించటం అక్కున చేర్చుకుని సహాయపడాలన్న గుణాలు అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. స్టార్ ను ప్రారంభించారు. చర్చి అభివృద్ధి నిమిత్తం లక్ష 25000 రూపాయలు అందించారు . కార్యక్రమంలో ఆయా సంఘ పాస్టర్లు, గ్రేస్ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి, సంఘస్తులు, యూత్ సభ్యులు గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు బందెల సురేష్, నల్లూరి రవి, పచ్చిగళ్ల అనిల్, ఎలిచర్ల సురేష్ దేవరకొండ నాని, కంచర్ల నాని తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పాలనలో అభివృద్ధి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ నాయకత్వంలో భారత దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది ప్రపంచంలో అగ్రరాజ్యంగా మారు తుందని భాజపా నాయకులు అన్నారు. మండలంలోని తోటవారి పాలెంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన భారత దేశం అగ్ర పథాన దూసుకుని వెడుతున్నది అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అరవపల్లి కుమార్, శంకరసెట్టి నాగేశ్వరరావు, శివాజీ, మేడికొండ భరణీరావు, ప్రసాద్, రాంబాబు, రామస్వామి రెడ్డి, రత్నం, శ్రీవెంకటేశ్వరరావు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## చదువుకుని ఉన్నత పౌరులుగా ఎదగాలి

మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత పౌరులుగా ఎదగాలని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ తెలిపారు. నియోజకవర్గ కాపు వన సమారాధన కార్యక్రమం కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో సూర్యలంక సముద్రం మార్గంలో జీడిమామిడి తోట ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని తెలిపారు. నల్లమోతు వారిపాలెం ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ కాపు విద్యార్థులకు కాపు వన సమారాధనలో రూ.12.44 లక్షలు విద్యా పురస్కారాల కింద అందించటం అభినందనీయమని తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్ నరాలశెట్టి ప్రకాష్, అంబటి మురళి, మాజీ మున్సిపల్ చైర్మన్ జిట్టా ప్రమీల రాణి, సీనియర్ మహిళా కాపు నాయకురాలు గుంటుపల్లి తులసి కుమారి, దమ్మనవారిపాలెం సర్పంచ్ వెంకటేశ్వరమ్మ సహా కాపు సేవా సంఘం నాయకులు పాల్గొన్నారు.

## తుపాను బాధితులకు దుప్పట్లు, చీరలు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : భారత సేవా శ్రమ సంఘం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మణీశ్వర్ ఆనంద్ స్వామీజీ చేతుల మీదుగా తుఫాను బాధితులకు ఆదివారం చీరలు, దుప్పట్లు పంపిణీ చేశామని సంఘ సభ్యులు తెలిపారు. పట్టణంలోని మూడవ వార్డు రాజీవ్ గాంధీ కాలనీలో తుఫాన్ కారణంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నటువంటి నిరుపేదలకు ఆర్థిక సహాయ సహకారాలు అందించడానికి ఆశ్రమం ఎప్పుడూ చేయూతనిస్తుందన్నారు. అనంతరం బాపట్ల మండలం కంకటపాలెం గ్రామంలో యానాదులకు దుస్తులు అందజేశారు. సుమారు 3 వందల మందికి చీర, దుప్పటి, టీ షర్టు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్సార్ కళ్యాణమండపం నిర్వాహకులు రాంబాబు, చౌదరి భవాని స్వామి, టిడిపి నాయకులు వడ్లమూడి వెంకటేశ్వరరావు, సబ్బినేని కిషోర్, మద్దిబోయిన భవనారాయణ పాల్గొన్నారు.

## గజ ఈతగాళ్లకు టీషర్ట్స్ పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : రాష్ట్ర మత్స్యశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ కన్నా మామి డయ్య ఆధ్వర్యంలో సూర్యలంక సముద్ర తీర ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న గజ ఈత గాళ్లకు టీ షర్ట్స్ ఇన్చార్జి ఎంపీడీవో శరత్ బాబుతో కలిసి టీ షర్టు పంపిణీ చేశారు. కన్నా మామిడియ్య మాట్లాడుతూ కార్తీక మాసంలో నాలుగవ ఆదివారం కావడంతో సముద్ర తీరానికి వచ్చేటువంటి భక్తులు సంఖ్య అధికంగా ఉండడంతో పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహిస్తున్న గజ ఈతగాళ్లు అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ సహాయకులు మరియదాసు తదితరుల పాల్గొన్నారు.

## నేడు రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర - బాపట్ల : తుఫాను కరువు నష్టాలపై ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుందని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ హాజరు కానున్నట్లు తెలిపారు. తుఫాను ప్రభావంతో నష్టపోయిన అన్నీ రకాల పంటలను నిష్పక్షపాతంగా గుర్తించి రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రత్యేకంగా 10 డిమాండ్స్‌తో అన్నీ రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాలతో జరిగే రౌండ్ సమావేశాన్ని విజయవంతం చేయాలని సింగరకొండ కోరారు.

# మార్పు కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

- మాజీ కేంద్రమంత్రి జేడీ శీలం

విశాలాంధ్ర- చీరాల : మార్పు కావాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మాజీ కేంద్రమంత్రి జేడీ శీలం అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ చీరాల మండల కార్యాలయం ఈపూరుపాలెం జెడ్పీ హైస్కూలు బాలురు పాఠశాల వద్ద నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దేవరపల్లి రంగారావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి జేడీ శీలం, జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు, నియోజకవర్గ ఇంచార్జి దేవరపల్లి రంగారావులు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. దేశాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని, కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని నేటి పాలకులు కార్పొరేట్ పరం చేస్తున్నారన్నారు. అధికారం వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తెస్తామని చెప్పిన నాయకులు ఇప్పుడు ఆ ఊసే ఎత్తట్లేదన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి తొలగించిన దళితులకు సంబంధించి 27 పథకాలను తిరిగి పునరుద్ధరిస్తామన్నారు. చీరాల ఇంచార్జి రంగారావుతో కలసి నాయకులు, కార్యకర్తలు పని చేయాలని పార్టీ నిబంధనల ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు హనీ గ్రేస్, చీరాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు పేర్లి బుజ్జిరాజు, చీరాల పట్టణ కాంగ్రెస్ యువజన అధ్యక్షులు ఐనంపూడి అఖిల్, రహమత్ అలీ, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు, కర్రెద్దుల సురేష్, బాపట్ల జిల్లా ప్రతినిధి మేరుగ రమేష్ బాబు, బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి జూటూరి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు, బండ్లమూడి విజయ్ కుమార్, చీరాల పట్టణ అధ్యక్షులు దాసి పీటర్ రమేష్, చీరాల నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పందరబోయిన సుబ్రహ్మణ్యం, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు, చీరాల మండల అధ్యక్షులు యర్రాకుల శ్రీనివాసరావు, వేటపాలెం మండల అధ్యక్షులు యెనుముల సూర్య ప్రదీప్, చీరాల నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు పీటర్ రమేష్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, తదితరులు పాల్గొన్నారు.

# విశాలాంధ్ర బాపట్ల జిల్లా

## వైభవంగా సమైక్యతా ర్యాలీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని దేవాంగపురి పంచాయితీ పరిధిలో దేవాంగ సమైక్యతా ర్యాలీని అంగరంగ వైభవంగా నిర్వ హించారు. పందిళ్లపల్లి గ్రామం నుండి దేవాంగపురి గ్రామం వరకు కన్నుల పండువగా జరిగిన ఈ ర్యాలీలో దేవాంగ కుల గురువు శ్రీ దయానంద పూరి స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అధిక సంఖ్యలో ప్రజలు రహదారికి ఇరువైపులా నిలబడి ర్యాలీకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవాంగ కార్పొరేషన్ ఛైర్మన్ బీరక సురేంద్ర, వైద్యులు సజ్జా హేమలత, దేవాంగ సామాజిక వర్గ పెద్దలు, సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలం లోని దేవాంగపురి - అక్కాయ పాలెం మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు ప్రయాణీకులకు గాయాలయ్యాయి. స్థానికులు అందించిన సమాచారం ప్రకారం దేవాంగపురిలో ఉన్న కేపాల్ మిల్లులో పనికి వెళుతున్న కూలీలు ప్రయాణిస్తున్న ఆటోను కూల్ డ్రింక్స్ లోడుతో వెడుతున్న వ్యాను ఢీ కొట్టిన సందర్భంలో ఈ ప్రమాదం జరిగింది. ఆటోలో ప్రయాణిస్తున్న వారిలో నలుగురికి బలమైన గాయాలయ్యాయి. మిగిలిన వారికి చిన్న చిన్న దెబ్బలు తగిలాయి. గాయాలైన వారిని 108 అంబులెన్సులో చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## దేవాంగుల కార్తీక వనభోజనాలు

విశాలాంధ్ర - వేటపాలెం : జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం, దేవలా మనో బ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘం, సేనాధి పతులు ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాలు కార్తీక మాసం సందర్భంగా చివరి అదివారం రోజున దేవాంగ పురి పంచాయతీ లోని బీవీ అండ్ బిన్ హైస్కూల్ లో జరిగాయి. జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం దేవలా మనోబ్రహ్మ సంఘం 12 గ్రామలలోని ప్రజలు సేనాధిపతులు కలిసి వన భోజనాలు ఏర్పాటు చేశారు. ముందుగా కుల గురువుగారు హంపి పీఠదిపతి శ్రీ దయానందపురి స్వామీజీ పందిళ్లపల్లి లోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి కుల పెద్దలు ఏర్పాటు చేసిన వాహనంలో పందిళ్ళపల్లి నుండి హస్తనాపురం వరుకు ఊరేగింపుగా వచ్చారు. బీవీబిన్ హైస్కూల్‌లో సభ ఏర్పాటు చేశారు. ఈ హంపి పీఠదిపతి దయానంద పురి స్వామీజీ, ఏపీ దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, ఏపీ సంక్షేమ సంఘం అధ్యక్షులు డీకే నాగరాజు, మాజీ అధ్యక్షులు నాక్కిన చిన్న వెంకట్ రాయుడు, మాజీ ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి శివ శంకరయ్య, వేటపాలెం జడ్పీటీసీ బండ్ల తిరుమల దేవి, ఏపీ మహిళా అధ్యక్షులు సజ్జా హేమలత, బండారు ఆనంద్ ప్రసాద్ మాజీ చైర్మన్ పెడన, బాలనందం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సజ్జా వెంకటేశ్వరావు, బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కుర్మా రాహుల్జి, ప్రధాన కార్యదర్శి అరుణ్ బాబు, దేవలా మనోబ్రహ్మ అధ్యక్షులు మెహన్ రావు వోలుకుల, ఏపీ పండితుల అర్చకులు సంఘం అధ్యక్షులు చల్లా రామారావు, మాజీ ప్రిన్సిపాల్ సత్రం మల్లేశ్వరావు, గుత్తి విశ్వేశ్వరావు, కర్ణ లక్షరావు, బుసం శ్రీను, చింత రాము పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర- పిట్టల వానిపాలెం : మండలంలోని అల్లూరు గ్రామానికి చెందిన 12 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం పిట్టలవాని పాలెం మండల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కండువ కప్పుకొని పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన చూడలేక పార్టీ లోకి చేరారన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రజలు ఎవ్వరికి ఇబ్బందులు కలగలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు ఆఫ్జాల్, సాంబశివరాజు, వెంకటపతి రాజు, నాగరాజు, కృష్ణా, మేక సుబ్బారావు, శ్రీధర్ వర్మ, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన రవికుమార్

విశాలాంధ్ర- చీరాల : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తుఫాను బాధితులను పరామర్శిం చేందుకు బాపట్ల జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో బాపట్ల లోని పార్టీ కార్యాలయం వద్ద చీరాలకు చెందిన ప్రముఖ విద్యావేత్త డాక్టర్ పోగడదండ రవికుమార్ కలిశారు. గతంలో రవికుమార్ పార్టీ తరుపున చేసిన కార్యక్రమాలను చంద్రబాబుకి వివరించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేసి ప్రస్తుతం పార్టీలో పూర్తి సమయం కొనసాగుతున్నానని రవి కుమార్ చంద్రబాబుకు వివరించాం

## రాష్ట్రస్థాయి టోర్నమెంట్ నిర్వహణ అభినందనీయం

-ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - మార్టూరు : మార్టూరు లాంటి గ్రామీణ ప్రాంతంలో నూతన క్రీడ షూటింగ్ బాల్ రాష్ట్రస్థాయి టోర్న మెంట్ నిర్వహించడం అభి నందనీయమని బాపట్ల పార్లమెంటు టిడిపి అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మార్టూరులోని స్థానిక వివేకానంద నెక్స్ జెన్ పాఠశాలలో 42వ రాష్ట్రస్థాయి అండర్ 19 షూటింగ్ బాల్ బాలబాలికల పోటీలు ఆదివారం ముగిశాయి. బాలుర విభాగం నుండి బాపట్ల జిల్లా జట్టు, గుంటూరు జిల్లా జట్లు ఫైనల్‌కు చేరాయి. ఈ రెండు జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ హోరాహోరీగా ఆసక్తికరంగా జరిగింది. చివరకు 15-14 స్కోర్‌తో బాపట్ల జిల్లా జట్టు విజయం సాధించి టోర్నమెంట్ విజేతగా నిలిచింది. ద్వితీయ స్థానం గుంటూరు జిల్లా జట్టు, తృతీయ స్థానం నెల్లూరు జిల్లా జట్టు సాధించాయి. టోర్నమెంట్ విజేత అయిన బాపట్ల జిల్లా జట్టు లో వివేకానంద నెక్స్‌జెన్‌కు చెందిన ముగ్గురు క్రీడాకారులు పాల్గొని జట్టు విజయంలో కీలకపాత్ర సాధించడం విశేషం. బాలికల విభాగం నుండి గుంటూరు, శ్రీకాకుళం జట్లు ఫైనల్స్‌కు చేరగా గుంటూరు జిల్లా జట్టు తొలి బహుమతి సాధించింది. శ్రీకాకుళం జట్టు ద్వితీయ స్థానం, అనకాపల్లి జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించాయి.